www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 21 ఫిబ్రవరి 2024

సామాజిక న్యాయం అందుబాటులోకి రావాలి : జడ్జి

కడప : పేదరికం, లింగ, శారీరక వివక్షత, నిరక్షరాస్యత మతపరమైన వివక్షను తొలగించేందుకు సామాజిక న్యాయం అందుబాటులోకి రావాలని సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో సరోజినీ నగర్ ఎస్‌టి కాలనీలో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు. కార్యక్రమంలో డిస్టిక్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ హెచ్. వెంకటసుబ్బయ్య, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ కరీముల్లా బాష, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కె. మునిస్వామి, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్. యోగయ్య, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇన్‌ఛార్జి హెడ్‌మాస్టర్ లక్ష్మీనారాయణ, పారా లీగల్ వాలంటరీ జె. సురేష్ సహాయం పాల్గొన్నారు.

ఇఎంటి పోస్టుల భర్తీలో ఇష్టారాజ్యం

- అనర్హులుగా మెడికల్ ఇన్‌సర్వీస్ పీజీలు!
- పులివెందుల వైద్య కళాశాల పోస్టింగ్స్ భర్తీలో తిరస్కృతి
- జిజిహెచ్‌లో మూడు పోస్టుల భర్తీకి బ్రేక్
- గైడ్‌లైన్స్ అప్‌డేట్ కావడంలో వైఫల్యం

ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఇఎంటి) పోస్టుల భర్తీలో ఇష్టారాజ్యం నడుస్తోంది. 2008లో అప్పటి వైఎస్ సర్కారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 108లో మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఎమర్జెన్సీ మెడికల్ ఇన్‌సర్వీస్ పోస్టు గ్రాడ్యుయేషన్ డిప్లమా కోర్సులకు శ్రీకారం చుట్టింది. పీజీ డిప్లమా కోర్సును పూర్తి చేసిన వారిని ఎమర్జెన్సీ మెడికల్ పోస్టులకు రిక్రూట్‌మెంట్ చేసింది. తాజాగా జిజిహెచ్, పులివెందుల మెడికల్ కళాశాలలో భర్తీ నిమిత్తం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఇన్‌సర్వీస్ పోస్టు గ్రాడ్యుయేషన్ పీజీ (డిప్లమా) పూర్తి చేసిన అభ్యర్థుల దరఖాస్తులను తిరస్కరించడం చర్చనీయాంశంగా మారింది. బిఎస్‌సి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (డిగ్రీ తరహా) కోర్సు పూర్తి చేసిన వారిని అర్హులుగా నిర్ణయించి, పీజీలను విస్మరించడం విమర్శలకు ఆస్కారాన్ని కలిగిస్తోంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోస్టుల భర్తీ ప్రక్రియ ఊపందుకుంది. కడప ప్రభుత్వ వైద్య కళాశాల యంత్రాంగం 48 ఇఎంటి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. 48 మంది టెక్నీషియన్ పోస్టులకు దరఖాస్తులు చేసుకున్నారు. వీరిలో 12 మంది పీజీ డిప్లమా, 12 మంది బిఎస్‌సి, మరో 18 మంది ఇతర కోర్సులు చేసిన అభ్యర్థుల దరఖాస్తులు ఉన్నట్లు సమాచారం. 12 పీజీ దరఖాస్తులను తిరస్కరించి భర్తీ చేపట్టడం పీజీల్లో ఆందోళన నెలకొంది.

2013 సంవత్సరంలో 108 సేవల విభాగంలో సీనియర్లుగా గుర్తింపు పొంది, ఎంట్రన్స్ టెస్ట్‌లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులను పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులకు ప్రభుత్వం ఎంపిక చేసింది. బిఎస్‌సి కంటే ఉన్నత విద్య పీజీ కోర్సును అభ్యసించిన వారిని విస్మరించి డిగ్రీ (బిఎస్‌సి ఇఎంటి) చేసిన వారిని అర్హులుగా నిర్ణయించమేమిటనే ప్రశ్న వినిపిస్తోంది. 2022 నవంబర్‌లో విజయనగరం, తాజాగా కడప జిల్లాలో మినహా మిగిలిన జిల్లాలో కొత్తగైడ్ లైన్స్ ప్రకారం పీజీలను పోస్టింగ్స్‌కు అర్హులుగా చేసి పోస్టుల భర్తీ నడిపిన జిల్లాలను ఉదహరిస్తుండడం గమనార్హం. గైడ్‌లైన్స్ అప్‌డేట్ గాకుండా ఇష్టానుసారంగా వ్యవహరించమేమిటనే వాదన వినిపిస్తోంది. 2022 ఆగస్టులో రాష్ట్రంలోని 10 పాత వైద్య కళాశాలలకు మూడు పోస్టుల చొప్పున 64 టెక్నీషియన్ పోస్టులను భర్తీ ప్రక్రియ నడిచింది. ఇప్పటి వరకు 61 పోస్టులను భర్తీ చేసినట్లు సమాచారం. మిగిలిన మూడు పోస్టులు ముఖ్యమంత్రి జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు చెందినవి కావడం గమనార్హం. వీటిని భర్తీ చేయాలనే జాయింట్ కలెక్టర్ సూచనను జిజిహెచ్ సూపరింటెండెంట్ బేఖాతర్ చేశారనే విమర్శలు ఉన్నాయి. త్వరలో పులివెందుల మెడికల్ కళాశాల ఇఎంటి పోస్టుల భర్తీ ప్రక్రియలో పీజీలను తిరస్కరించడం పట్ల చర్చనీయాంశంగా మారింది. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి యూనివర్శిటీగా నామకరణం చేసిన మెడికల్ కళాశాలల్లో ఆయన ఉన్నత విద్యకు సిఫారసు చేసిన పీజీ అభ్యర్థులను తిరస్కరించడం విస్మయాన్ని కలిగిస్తోంది. 2022 ఆగస్టు, 2023 మార్చి, తాజాగా నెల రోజుల కిందట నోటిఫికేషన్ విడుదల చేసి ఇష్టారాజ్యంగా టెక్నీషియన్ పోస్టుల భర్తీ ప్రక్రియను చేపట్టడమేమినే ప్రశ్న వినిపిస్తోంది. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోస్టుల రిక్రూట్‌మెంట్‌లో పీజీ డిప్లమా, బిఎస్‌సి ఇఎంటిలకు సమాన అవకాశాలు కల్పించిన అనంతరం మెరిట్ ఆధారంగా రిక్రూట్ మెంట్ నిర్వహించాలనే వాదన వినిపిస్తోంది.

కంబైన్డ్ నోటిఫికేషన్‌లో భర్తీ చేస్తాం

ఇఎంటి పోస్టింగ్స్‌కు కంబైన్డ్ నోటిఫికేషన్‌లో ఇవ్వడమైంది. డిఎంఇ ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపల్‌తో కలిసి రిక్రూట్‌మెంట్ ప్రొసీజర్‌ను పాటించి జాబితాను సిద్ధం చేశాం. జిజిహెచ్ పరిధిలోని మూడు పోస్టింగ్స్‌ను చేర్చాం. ఒకటి, రెండు రోజుల్లో కలెక్టర్ సంతకం చేయడంతో భర్తీ ప్రక్రియ పూర్తి కానుంది.

- కె.రమాదేవి, సూపరింటెండెంట్, ప్రభుత్వ సర్వజనాస్పత్రి, కడప.

ఉద్యోగుల సమస్యలు
తక్షణమే పరిష్కరించాలి

ఎపి జెఎసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ శివారెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగులకు ఐఆర్ 30శాతం ఇవ్వాలని ఎపి జెఎసి డిప్యూటీ సెక్రటరీ జనరల్, ఎపి ఎన్‌జిఒ ప్రధాన కార్యదర్శి కె.వి.శివారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట నల్ల బ్యాడ్జీలతో ఎపి జెఎసి ఉద్యోగులు మహా ధర్నా నిర్వహించారు. అంతకు ముందు నల బ్యాడ్జీలతో మహావీర్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శివారెడ్డి, చైర్మన్ బి. శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్ ,రాష్ట్ర సెక్రటరీ కృష్ణా రెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జెఎసి కన్వీనర్ డి. రవికుమార్ మాట్లాడారు. ప్రభుత్వం నాలుగు సంవత్సరాల నుంచి ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 12వ పిఆర్‌సి అమలు చేయాలన్నారు. జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ డిఎ, పిఆర్‌సి, అరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. ఒపిఎస్‌ను అమలు చేయాలన్నారు. పెన్షనర్లకు అడిషనల్ క్వాంటాం పెంచాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల అందరిని వెంటనే రెగ్యులర్ చేయాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయల సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. 11వ పిఆర్‌సి ఆర్ఎస్ వెంటనే చెల్లించాలని కోరారు. ఎఇహెచ్ఎస్ ద్వారా అన్ని నెట్ వర్క్ హాస్పిటల్‌ల్లో నగదు రహిత వైద్యం అందించాలని చెప్పారు. ఐఆర్ 30 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 27న నిర్వహించే చలో విజయవాడలో ర్యాలీ, ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం చొరవ చూపి ఉద్యోగులకు పెండింగ్ డిమాండ్స్ పరిష్కరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు కొండయ్య, జెఎసి నాయకులు తిమ్మారెడ్డి, నిత్య పూజయ్య, బాలపులయ్య, వాసన్, నరసింరెడ్డి, నిర్మల జ్యోతి, గౌరీ, జ్యోతి, వెంకట్ రెడ్డి, కె చిన్నయ్య, సైలేశ్వర్ రెడ్డి, పద్మనాభం, కాటమయ్య, రాజగోపాల్ రెడ్డి నాయకులు శ్రీనివాసులు, నాగార్జున, బాలయ్య, భూషణం, అన్ని తాలూకా అధ్యక్షులు కార్యదర్శులు, కార్య వర్గ సభ్యులు,పెన్షనర్ల అసోసియేషన్ రాధ కృష్ణ, కృష్ణ కుమారి, అరుణమ్మ, జానకి, బాదుల్లా పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు, జెఎసి నాయకులు

పేదింటి ఆడపిల్లకు ఆర్థిక పెన్నిధి 'కల్యాణమస్తు'

ప్రజాశక్తి - కడప

వైఎస్ఆర్ కల్యాణమస్తు, షాదీ తోఫా పథకం పేదింటి ఆడపిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే అపురూపమైన ఆర్థిక పెన్నిధి అని కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్ఆర్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకం 5వ విడత ఆర్థిక సాయాన్ని తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయం నుంచి మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుంచి కలెక్టర్ పాటు ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, డిఆర్వో గంగాధర్ గౌడ్, డిఆర్‌డిఎ పీడీ ఆనంద్ నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతిలు హాజరయ్యారు. విసి ముగిసిన అనంతరం పథకానికి సంబంధించి వైఎస్ఆర్ జిల్లాలో వివాహం చేసుకున్న అర్హులైన 530 జంటలకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 4,32,35,000 లను మెగా చెక్కు రూపంలో కలెక్టం అతిధులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బాల్య వివాహాలను అరికట్టేందుకు, చదువును ప్రోత్సహించడం కోసం పదో తరగతి నిబంధనను అమలు చేస్తూ ఆడపిల్లల బంగారు భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఏడాదిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ పథకానికి సంబంధించి అర్హులను ఎంపిక చేసి లబ్ధిదారులకు కల్యాణమస్తు, షాదీ తోఫాలను పెళ్లి కుమార్తె తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుందని తెలిపారు. అరులైన వారు పెళ్లి అయిన 60 రోజుల్లోపు http://gsws-nbm.ap.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అనంతరం అధికారులు దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలోనూ విచారించి అర్హుల జాబితాను ప్రకటిస్తారన్నారు. అలాగే, రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పి. రామసుబ్బారెడ్డి, డిఆర్ఒ గంగాధర్ గౌడ్, సాంఘిక సంక్షేమ శాఖ, డిఆర్‌డిఎ, మెప్మా, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, లబ్ధి పొందిన వధూవరులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు ఉపయోగకరం

ప్రజాశక్తి-కాశినాయన

గ్రామాలలో వాలంటీర్లు చేస్తున్న సేవలు ప్రజలకు ఉపయోగకరంగానే ఉన్నాయని ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధా తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన నరసాపురంలోని వెలుగు సభాభవనంలో ఉత్తమ వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. వాలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతినెలా 1 తెల్లవారుగానే వారి ఇళ్లకు వెళ్లి పింఛను పంపిణీ చేస్తున్నారు ఏది దరఖాస్తులు చేయాలన్నా వాలంటీర్ల ద్వారానే చేస్తారన్నారు. గత ప్రభుత్వంలో కార్యాలయాల చుట్టూ తిరిగి ప్రజలు ఇబ్బందులు పడేవారని వాపోయారు. ఆ ఇబ్బందులు ప్రజలకు ఉండకూడదనే ఉద్దేశంతో జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు. అనంతరం ఉత్తమ వాలంటీర్లకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైసిపి యూత్ లీడర్ ఆదిత్య రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రమణారెడ్డి, ఎంపిడిఒ తహశీల్దార్, సచివాలయాల మండల కన్వీనర్ హనుమంత రెడ్డి, వైసిపి నాయకులు రామసుబ్బారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, పిచ్చిరెడ్డి, రాఘవరెడ్డి, మిద్దెల జగన్ మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు , వాలంటీర్లు పాల్గొన్నారు. **కలసపాడు :** ముఖ్యమంత్రి ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో వాలంటీర్లది కీలకమైన పాత్ర అని బద్వేల్ నియోజకవర్గపు ఎమ్మెల్యే డాక్టర్ సుధ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వాలంటీర్లకు సేవా రత్న, సేవా మిత్ర, సేవ వజ్ర, పురస్కార అవార్డులను ఎంపిడిఒ కోటేశ్వర ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ డిసి గోవింద్‌రెడ్డి సారథ్యంలో, ఎమ్మెల్యే డాక్టర్ సుధా బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర యువ నాయకులు, దేవసాని, ఆదిత్యరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కరెంట్, రమణారెడ్డి, జడ్పిటిసి అంకన, గురువిరెడ్డి, ఎంపిపి బోధన బోయిన, నారాయణ, సింగిల్ విండో అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, రాజుపాలెం సర్పంచ్, సుధా రామకృష్ణారెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు సగిలి. సుదర్శన్, జెఎసి మండల కన్వీనర్ చిత్త, రాజశేఖర్‌రెడ్డి, కలసపాడు ఉప సర్పంచ్, వీరారెడ్డి, రాంబాబు, మండల బిసి సెల్ అధ్యక్షులు, రమేష్, వాలంటీర్లు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

వాలంటీర్‌కు సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

చలో విజయవాడను జయప్రదం చేయండి

కడప : రాష్ట్ర ప్రభుత్వం కొత్త డిఎస్‌సిని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల రెడ్డి నేతృత్వంలో ఈ నెల 22న విజయవాడలో నిర్వహించే సచివాలయం ముట్టడి కార్యక్రమానికి జిల్లా నుంచి యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నంది మండలం వెంకటసుబ్బయ్య పిలుపునిచ్చారు. వైసిపి మళ్ళీ అధికారంలోకి వస్తే ఉన్న ఉద్యోగాలు కూడా ఊడిపోతాయని అన్నారు. మంగళవారం అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సచివాలయం ముట్టడితో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కళ్లుతెరిపిస్తామని అన్నారు. గతంలో ఎన్నికలకు ముందు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి రాగానే వాటిని జగన్మోహన్‌రెడ్డి తుంగలో తొక్కారు అన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ, యువజన కాంగ్రెస్ నాయకులు మహేష్ పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసం మహోన్నతమైంది

కడప : వ్యక్తిత్వ వికాసం, సామాజిక అభివృద్ధిలో విద్య పాత్ర మహోన్నతమైందని జిల్లా యువజన సర్వీసుల శాఖ (స్టెప్) సిఇఒ సి.సాయి గ్రేస్ అన్నారు. మంగళవారం స్టెప్ ఆధ్వర్యంలో కడప నగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విశ్వ భారతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపల్, ఎపిరెసిడెన్షియల్ జూనియర్ కళాశాల సి. థామస్ రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిత్వం అనేది ఒక వ్యక్తి వాస్తవ పరిస్థితుల పట్ల ప్రదర్శించే ప్రవర్తన ద్వారా వర్గీకరించబడుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగరాజు, ఉపాధ్యాయులు కె.వి. ప్రసాద్ రెడ్డి, స్టెప్ మేనేజర్ సుబ్బరాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యాక్టరీలు, మాల్స్‌పై చర్యలు తీసుకోవాలి

కడప : కడప నగరం వ్యాప్తంగా ఫైర్ సేఫ్టీ లేని ఫ్యాక్టరీలు, మాల్స్‌పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫైర్ సేఫ్టీలు మెజర్మెంట్స్ పాటించకుండా, కార్మికుల ప్రాణాలు రిస్క్‌లో పెడుతున్న యాజమాన్యాలపై అధికారులు కొరడా ఝుళి పించాలని అన్నారు. ఏదో ఒక ప్రమాదం జరిగితే తప్ప అధి కారులు తనిఖీలు చేసి ఫ్యాక్టరీలు, మాల్స్, హాస్పిటల్స్ పైన చర్యలు తీసుకునే దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదో ఒకటి జరిగి అందులో పని చేస్తున్న కార్మికుల ప్రాణాలు పోతే తప్ప మీరు స్పందించరా అని ప్రశ్నించారు. నగరంలో ఉన్న ఫ్యాక్టరీలు, మాల్స్‌లో కనీసం 40 శాతం అయినా ఫైర్ సేఫ్టీలు ఉన్నాయా పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి నిం బంధనలు ఫ్యాక్టరీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్, టాక్సీ యూనియన్ స్టేట్ కో-ఆర్డినేటర్ హబీబుల్లా, జిల్లా నాయకులు ఇమ్రాన్, అనిల్, సాయి, బాలకృష్ణ పాల్గొన్నారు.

25న బంజారాల గర్జన సభ

కడప అర్బన్ : కదిరి జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో ఈనెల 25న బంజారాల గర్జన సభ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు రమావత్ జగన్ రాథోడ్ పేర్కొన్నారు. మంగళవారం సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా రాష్ట్ర కోశాధికారి డాక్టర్ శివా నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్జన సభకు జిల్లాలోని అన్ని తాండాలల నుంచి బంజారాలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమస్యల పైన రాజకీయ, వైద్యం, విద్య, ప్రజా సమస్యలు, ఉద్యోగుల సమస్యల పైన ప్రభుత్వం వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా మాజీ అధ్యక్షులు వెంకట స్వామి నాయక్, జిల్లా యువజన నాయకులు పాల్గొన్నారు.

శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

పాత పెన్షన్ విధానాన్ని మేనిఫెస్టోలో చేర్చండి

ప్రజాశక్తి - కడప అర్బన్

రాబోయే ఎన్నికల్లో టిడిపి ప్రకటించబోయే మేనిఫెస్టోలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామనే హామీని చేర్చే విధంగా రాష్ట్ర నాయకత్వంపై ఒత్తిడి తీసుకురావాలని టిడిపి కడప పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డిని యుటిఎఫ్ జిల్లా శాఖ కోరింది. మంగళవారం ద్వారకా నగర్ లోని ఆయన స్వగృహంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపి ప్రకటించబోయే మేనిఫెస్టోలో సిపిఎస్ విధానాన్ని పునరుద్ధరిస్తూ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం చేసే విధంగా ప్రకటించాలని కోరారు. ఏ రాజకీయ పార్టీ అయితే పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని హామీ ఇస్తుందో వారికే రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ 'ఓట్ ఫర్ ఓపిఎస్' అనే నినాదం ద్వారా మద్దతు పలుకుతామని తెలిపారు. స్పందించిన శ్రీనివాసులురెడ్డి కచ్చితంగా ఉద్యోగుల న్యాయ బద్ధమైన సమస్యల పరిష్కారం కోసం టిడిపి ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్, నాయకులు గోపీనాథ్, అబ్దుల్ ఘనీ, వెంకట రమణ, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

వైవీయూకు పిఎంయుఎస్‌హెచ్‌ఎ నిధులు మంజూరు

కడప అర్బన్ : భారత ప్రభుత్వం ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ (పిఎం యుఎస్ హెచ్ఎ) ద్వారా యోగివేమన విశ్వవిద్యాలయానికి రూ.20 కోట్ల నిధులు మంజూరు చేసింది. భారత ప్రధాన మంత్రి నరేంద్రమోది పిఎం యుఎస్ఎ ప్రాజెక్టును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన సందేశాన్ని లైవ్‌లో విద్యార్థులు విన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందుగా వైవీయూలోని తాళ్లపాక అన్నమాచార్య సెనెట్ సమావేశమందిరంలో విసి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ వైవీయూకు నిధులు విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రర్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య ,ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి, రీసెర్చ్ స్కాలర్స్ , విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ

పోరుమామిళ్ల : ఈనెల 18న చాపాడు సిబిఐటి స్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి తేక్వాండో పోటీలలో వారియర్స్ అకాడమీ క్రీడాకారులు మంచి ప్రతిభ చాటారని, వారియర్స్ అకాడబి కోచ్ సుభాష్, బాలు పేర్కొన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ వారియర్స్ అకాడమి తరుపున 30 మంది విద్యార్థులు పాల్గొన్నారని, 7 గోల్డ్ మెడల్, 9 సిల్వర్ మెడల్, 9 బ్రాంచ్ మెడల్ సాధించారన్నారు. నదిష్ , గురు వెంకట తేజ , మోక్షిత్, భరత్ ,సాయి కృష్ణ తేజ, గణేష్ , మౌనవర్ధన్ గోల్డ్ మెడల్ సాధించారు. ఇలాగే మరెన్నో మోడల్స్ తీసుకు రావాలన్నారు. వారియర్స్ అకాడమీ కోచ్ రఫీ ,గురు సాయి ,నయీమ్ నారాయణ విద్యార్థులను అభినందించారు.

22న శ్యామల మాతాంగిదేవి విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి-చెన్నూరు

మండలంలోని గోపవరం గ్రామం వద్ద కడప పుష్పగిరి రోడ్డు ప్రక్కన ప్రతిష్టాత్మకంగా శ్రీ శ్యామల మాతాంగిదేవి ఆలయంలో ఈనెల 22న ఉదయం 10.30 గంటలకు పుష్పగిరి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ అభిన ఉద్దండ విద్యా శంకర భారతి స్వామి చేతులు మీదుగా శ్రీ శ్యామల మాతాంగి దేవి యంత్ర. విగ్రహ ప్రతిష్టాపన చేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఆలయాన్ని సందర్శించే భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నసంతర్పణ ఉంటుందన్నారు.

ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు రానున్న సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్‌రామరాజు ఎన్నికల నిర్వహణ అధికారులను ఆదేశించారు. మంగళవారం కడప జిల్లా పరిషత్ సభా భవనంలో సాధారణ ఎన్నికలు - 2024కు సంబంధించి ఇఆర్ఒలు, సబ్ డివిజనల్ పోలీసు అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, స్టాటిస్టిక్ సర్వైలెన్స్ టీమ్స్, వీడియో సర్వైలెన్స్ టీమ్స్, వీడియో వ్యూవింగ్ టీమ్స్ మొదలైన ఎన్నికల ప్రవర్తన నియమావళి సిబ్బంది, అసెంబ్లీ నియోజకవర్గాల మాస్టర్ ట్రైనర్స్‌కు కడప నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్‌తోపాటు అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అదనపు ఎస్పీ (అడ్మిన్) సుధాకర్ బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మరో కొన్ని రోజుల్లోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో ఎన్నికలను సజావుగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి అధికారి సంసిద్ధం కావాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సాధారణ ఎన్నికల నిర్వహణను అత్యంత ప్రాధాన్యతతో, పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతోందన్నారు. ముఖ్యంగా ఎన్నికల విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బంది పాత్ర అత్యంత కీలకమైందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచా తప్పక పాటించాలన్నారు. ముఖ్యంగా ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఎప్పటికప్పుడూ అప్రమత్తంగా ఉంటూ వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ పారదర్శక ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన 24 గంటలలోనే పార్టీలకు సంబంధించిన గుర్తులు, రాజకీయ పార్టీల నేపథ్యం ఉన్న వ్యక్తులకు సంబంధించిన ఫోటోలను ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రయివేట్, పబ్లిక్ ప్రదేశాలలో పూర్తిగా తొలగించాలన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రతి అంశాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తూ చిత్తశుద్ధితో, బాధ్యతాయుతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్లు పోలింగ్ అధికారులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి, మెప్మా పీడీ సురేష్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పనా అధికారి సురేష్ కుమార్, డిఎస్‌పిలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అద్భుత బ్యాటింగ్ చేసిన రవిసింగ్, అన్స్‌యాదవ్, అంచిత్‌యాదవ్

భారీ స్కోరు దిశగా రైల్వేస్ జట్టు

- డబుల్ సెంచరీలు చేసిన అన్స్ యాదవ్, రవి సింగ్

ప్రజాశక్తి - కడప

కడపలోని వై.ఎస్. రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో సికె నాయుడు ట్రోఫీలో భాగంగా ఆంధ్ర, రైల్వేస్ జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో రైల్వేస్ జట్టుకు చెందిన అన్స్ యాదవ్, రవి సింగ్ ఇద్దరూ కూడా డబల్ సెంచరీ చేశారు, అంచిత్ యాదవ్ సెంచరీ చేయడంతో ఆ జట్టు భారీ స్కోరు దిశగా పయనిస్తోంది. 2 వికెట్ల నష్టానికి 334 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో మూడవరోజు బ్యాటింగ్ ప్రారంభించిన రైల్వేస్ జట్టు ఆట ముగిసే సమయానికి 174.0 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 638 పరుగుల భారీ స్కోరు సాధించింది. రైల్వేస్ జట్టులోని రవి సింగ్ బ్యాటింగ్‌లో చిచ్చరపిడుగుల చెలరేగిపోయాడు. 311 బంతులను ఎదుర్కొని 17 బౌండరీలు, 13 సిక్సర్ల సహాయంతో 258 పరుగులు (డబల్ సెంచరీ) చేశాడు. మరో బ్యాట్స్ మెన్ అన్స్ యాదవ్ బ్యాటింగ్‌లో చెలరేగిపోయాడు. 523 బంతులను ఎదుర్కొని 13 బౌండరీలు, 2 సిక్సర్ల సహాయంతో 235 పరుగులు (నాటౌట్) డబల్ సెంచరీ చేశాడు. అంచిత్ యాదవ్ 191 బంతులను ఎదుర్కొని 12 బౌండరీలు, ఒక సిక్సర్ సహాయంతో 117 (నాట్ అవుట్)పరుగులు చేశాడు.

ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం

కడప అర్బన్ : విద్యార్థులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కడప మునిసిపల్ అడిషనల్ కమిషనర్ కె.రాకేష్ చంద్ర తెలిపారు. మంగళవారం డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్-3 వి.రమాదేవి ఆధ్వర్యంలో వారం రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా ఐదవ రోజు అలంఖాన్ పల్లి గ్రామమైన ఎన్ఆర్ పల్లెలో పల్లా హాస్పిటల్, సిఆర్ఐ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కడప మునిసిపల్ అడిషనల్ కమిషనర్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసి పేదలకు సేవచేయడం అభినందనీయమని చెప్పారు. విద్యార్థులు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు.

పరీక్ష సామగ్రిని అందజేస్తున్న అతిథులు

పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

పట్టణ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని పదవ తరగతి, ఇంటర్ బాలికలకు పబ్లిక్ పరీక్షలు రాసేందుకు అవసరమైన పరీక్ష సామగ్రిని మంగళవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చిరంజీవి హాజరై మాట్లాడారు. పాఠశాలలోని 108 మంది బాలికలకు దాదాపు రూ. 10 వేల విలువైన సామగ్రిని అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణానికి చెందిన హెచ్.పి.గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కత్రిమల ఓబులేసు సాయం చేశారు. కార్యక్రమంలో వివేకానంద ఫౌండేషన్ సంస్థ గౌరవ సలహాదారుడు రాజోలి శ్రీధర్ రెడ్డి, వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, సంస్థ ప్రతినిధి ఎ. జయరాం, నజీమా బేగం, ఎ. పద్మావతి, కె. సుప్రజ కె. ధనలక్ష్మి , బి.లూస్సీ పాల్గొన్నారు.

ఎస్‌టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా రమణారెడ్డి

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా పి.రమణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి, కో- కన్వీనర్ ఆర్.రమణ తెలిపారు. శని,ఆదివారాలలో పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరంలో జరిగిన రాష్ట్రకౌన్సిల్ సమావేశాలలో నిర్వహించిన నూతన రాష్ట్రకార్యవర్గ ఎన్నికలలో మన పోరుమామిళ్ల ప్రాంతానికి చెందిన రమణారెడ్డి రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికకావడం హర్షించదగ్గ విషయమన్నారు. గతంలో కలసపాడు మండలశాఖ అధ్యక్షుడిగా, జిల్లా కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షుడుగా, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడుగా, రాష్ట్రకౌన్సిలర్ గా,రాష్ట్రకమిటీ కన్వీనర్‌గా, రాష్ట్రకార్యదర్శిగా, జిల్లా అధ్యక్షుడిగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రమణారెడ్డి విశేష కృషి చేశారన్నారు.

కనీస వసతుల్లేని మున్సిపాలిటీ

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు పురపాలక సంఘంలో కనీస వసతులు కల్పించడంలో మున్సిపాలిటీ వైఫల్యం చెందిందని కౌన్సిల్ సభ్యులు ఆరోపించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కౌన్సిల్ సమావేశాన్ని చైర్మన్ మాచనూరు చంద్ర అధ్యక్షతన నిర్వహించారు. కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ మున్సిపాలిటీలో డ్రైనేజీ సమస్య ఉందని, మురుగు కాలువ నిర్మాణం చేపట్టాలన్నారు. సిమెంట్ రోడ్లు, మౌలిక వసతులు కల్పించడంలో విఫలం చెందారన్నారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో కూడా వీధిదీపాలు పనిచేయడం లేదన్నారు. మున్సిపాలిటీకి చెందిన ఖాళీ స్థలాల్లో వాణిజ్య సముదాయాలను నిర్మించి నిధులు సమీకరించుకోవాలన్నారు. సమావేశంలో 21 అంశాలను అజెండా రూపంలో ప్రవేశపెట్టారు. మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధికి రూ.16.13 కోట్లు : 'రాచమల్లు'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

పట్టణ పరిధిలోని 4వ వార్డు అభివృద్ధికి ఈ ఐదేళ్ల కాలంలో రూ.16.13కోట్లు ఖర్చు చేసినట్లు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆయన స్థానిక కౌన్సిలర్ పరకాలే ఓబులరెడ్డితో కలిసి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమృత్ పథకం కింద ఈ వార్డుకు మంచినీటి సౌకర్యం కల్పించామన్నారు. ప్రగతినగర్(సున్నపురాళ్ళపల్లి)లో రూ.35లక్షల ఖర్చుతో సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేశామన్నారు. సిరిపురి కాంప్లెక్స్ నిర్మించామన్నారు. దీన్ని వార్డు ప్రజలు గుర్తించారన్నారు. వీరితో స్థానిక కౌన్సిలర్ ఓబులరెడ్డికి సన్నిహిత సంబంధాలున్నాయన్నారు. ఇంటింటి ప్రచారంలో స్థానికుల నుండి మంచి స్పందన కనిపించిందన్నారు. అమృత్ నగర్కు చెందిన 100 కుటుంబాలు మంగళవారం వైసిపిలో చేరాయి. పెట్ల సుబ్బయ్య ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నవారికి రాచమల్లు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే వైద్యం : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి - చాపాడు

రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే వైద్యం తెచ్చిందని డిఎంహెచ్ఒ నాగరాజు పేర్కొన్నారు. మండల పరిధిలోని చియ్యపాడు గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని ప్రజలందరికీ వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్యం అన్ని రకాల వసతులతో కూడిన వైద్య సిబ్బందిని ప్రజల వద్దకే పంపుతోందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ రాజేష్కుమార్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓపిఆర్డి రాధాకృష్ణరెడ్డి, సర్పంచ్ ఓబులేసు, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఆశ నోడల్ పర్సన్ సుకన్య, సూపర్వైజర్ సరస్వతి, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, రమేష్, నారాయణరెడ్డి, ఎంఎల్హెచ్పిలు, ఎఎన్ఎంలు, సచివాలయం సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సచివాలయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పంటలకు గిట్టుబాటు ధర

ప్రజాశక్తి - వేంపల్లె

రైతులు పండించిన పంటలకు మార్కెట్ ధర కంటే 5 శాతం ఎక్కువగా గిట్టుబాటు ధర కల్పిస్తామని ప్రకృతి వ్యవసాయ రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ వి.నాగన్న తెలిపారు. మంగళవారం స్థానిక క్రిస్టియన్ కాలనీలో వేంపల్లె ప్రకృతి వ్యవసాయ ఎఫ్పిఒ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుస్థిర వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో నేషనల్ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్.సి.డి.సి) సహకారంతో సంఘం కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. వేంపల్లె ఎఫ్పిఒలో 314 మంది వాటాదారులుగా ఉన్నారన్నారు. సిఎస్ఎ సంస్థ రాష్ట్ర కో-ఆర్డినేటర్ అదినారాయణ మాట్లాడుతూ రైతులకు కావాల్సిన అన్ని రకాల యాంత్రిక పరికరాలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పంటకు పిజిఎస్ సర్టిఫికెట్ ఇస్తామన్నారు. డిసిసి బ్యాంకు మేనేజర్ బాలాజీ, హార్టికల్చర్ హెచ్ఒ రెడ్డయ్య, సిఎస్ఎ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి - వేంపల్లె

విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ శాఖ ఎస్ఇ రమణ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం స్థానిక మధురెడ్డి కల్యాణ మండపంలో వేంపల్లె, చక్రాయపేట, వేముల మండలాల్లో పని చేస్తున్న విద్యుత్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంపల్లె గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న విద్యుత్ సిబ్బందిని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని తెలిపారు. సంస్థ అభివృద్ధికి ప్రతి సిబ్బంది కృషి చేయాలని కోరారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ చౌర్యంపై కూడా ప్రత్యేక నిఘా పెట్టాలని చెప్పారు. బిల్లులు సకాలంలో వసూలు చేయాలని ఆదేశించారు. అనంతరం విద్యుత్ సమస్యల పరిష్కారంలో ప్రతిభ చూపిన విద్యుత్ సిబ్బందికి శాలువాతో సత్కరించి ప్రతిభ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో పులివెందుల డివిజన్ ఇఇ శ్రీనివాసులు, డిఇఇలు శ్రీకాంత్, గురుమోహన్రెడ్డి, ఎఇలు, ఆకౌంట్స్ అధికారులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

ప్రజాశక్తి - వేంపల్లె

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని, అప్పుడే లక్ష్యం వైపు వెళ్లేందుకు అవకాశం ఉంటుందని మాజీ జడ్పిటిసి డాక్టర్ ఎస్ఎఫ్ బాషా తెలిపారు. మంగళవారం స్థానిక ఉర్దూ మహిళా జూనియర్ కళాశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టాలని కోరారు. ప్రస్తుతం సమాజంలో అన్ని రంగాల్లో మహిళలే ఎక్కువ సంఖ్యలో రాణిస్తున్నారని చెప్పారు. సమాజ సేవ పట్ల బాలికలు పురోగతిం కావాలని పిలుపునిచ్చారు. చదువుల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ విజయభారతి, డాక్టర్ షాహినా, అక్షర కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

వేంపల్లె : స్థానిక పులివెందుల రోడ్డులోని డివి సుబ్బారెడ్డి మెడికల్ స్టోర్లో బుధవారం ఉచిత సంతాన సాఫల్య శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు డివి సుబ్బారెడ్డి తెలిపారు. కడప పద్మావతి మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 2గంటల వరకు ఉంటుందన్నారు. వేంపల్లె పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేర్లు నమోదు చేసుకొనుటకు 79956 29110, 78852 07490ను సంప్రదించాలని ఆయన కోరారు.

పలురకాలుగా హెచ్ఐవి వ్యాధి

ప్రొద్దుటూరు : నాలుగు రకాలుగా హెచ్ఐవి వ్యాధి సోకుతుందని, వీటి పట్ల మనం జాగ్రత్తలు తీసుకుంటే సమాజం నుండి ఈ వ్యాధిని దూరం చేయవచ్చని చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్ తెలిపారు. రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం ఆదేశాల మేరకు సొసైటీ ఆధ్వర్యంలో కళారూపాల ద్వారా మంగళవారం సాయంత్రం స్థానిక గాంధీ పార్కులో ఎయిడ్స్పై వీధి నాటక రూపంలో అవగాహనా కార్యక్రమం కల్పించారు. కార్యక్రమంలో ఐసిడిసి కౌన్సిలర్ బాలగంగాధర్, ఎఆర్టి కౌన్సిలర్ రేవతికుమారి, ల్యాబ్టెక్నీషియన్లు బాషా, విహెచ్ఎస్ క్లస్టర్ కో-ఆర్డినేటర్ మంజునాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో డిఆర్డిఎ సిసి మృతి

సింహాద్రిపురం : మండలంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో సిసిగా విధులు నిర్వహిస్తున్న సావిత్రి(45) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె స్వగ్రామం పులివెందుల మండలం ఇ.కొత్తపల్లి. అక్కడే ఆమె చనిపోయింది. మృతురాలికి భర్త ఆనందరెడ్డి, కుమారులు, వినోద్రెడ్డి, సతీష్రెడ్డి ఉన్నారు. ఆమె మండలంలోని బలపనూరు క్లస్టర్లో విధులు నిర్వహిస్తున్నారు. సిసి సావిత్రి మరణ వార్త తెలియగానే డిఆర్డిఎ పిడి మంజునాథ్, సిబ్బంది వెళ్లి మృతదేహం వద్ద నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. సావిత్రి నేత్రదానానికి కుటుంబసభ్యులు అంగీకరించారు. స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది నేత్రాలను సేకరించి హైదరాబాదు డాక్టర్ అగర్వాల్ నేత్రదాన కేంద్రానికి పంపించారు.

శ్మశానవాటికకు ప్రహరీ నిర్మించరూ..!

పలుమార్లు విన్నవించినా ఫలితం శూన్యం - కబ్జాకు గురవకుండా చూడాలని విన్నపం

రక్షణ గోడలేని అమృత్నగర్-2 శ్మశానవాటిక

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు మండలం అమృత్నగర్-2లోని శ్మశానవాటికను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామంలో సుమారు 5వేల మంది ఉన్నారు. అందరూ కూలీనాలీ చేసుకునే పేదవారే. మనిషి చివరి మజిలీ అయిన శ్మాశానవాటికు ఎలాంటి రక్షణగోడ లేకపోవడంతో ఆక్రమణకు గురయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అమృత్ నగర్లో పలు స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి. వాటి జాబితాలో శ్మశాన వాటిక కూడా చేరిపోతే మనిషికి చివరి మజిలీ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రెండు దశాబ్దాల క్రితం ప్రభుత్వం శ్మశాన వాటికకు అని అమృత్నగర్-2లో ఒకటిన్నర ఎకరా కేటాయించింది. ఆ స్థలం కబ్జాకు గురై ప్రస్తుతం 59 సెంట్లు మాత్రమే మిగిలిందని సమాచారం. అమృత్నగర్-2లో ఎవరైనా చనిపోతే అమృత్నగర్-1లోని శ్మశానవాటికకు తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. ఈ సమస్య గురించి పలుమార్లు అధి కారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని వాపోయారు. గతేడాది నవం బర్లో స్థానికులు సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా కంపచెట్లను తొల గించి చదును చేశారని స్థానికులు తెలిపారు. అనంతరం ఈ శ్మశాన వాటిక గురించి ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మనిషికి చివరిమజిలీగా మిగిలిపోయే శ్యశానవాటిక అన్యాక్రాంతం కాకుండా రక్షణ గోడ నిర్మించి, మౌలిక సౌకర్యాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

రక్షణ గోడ నిర్మించాలి

అమృత్నగర్-2లో శ్మశానవాటికకు రక్షణ గోడ నిర్మించాలి. ప్రస్తుతానికైతే అమృత్నగర్-1ని ఉపయోగించుకుంటున్నాం. భవిష్యత్లో ఆ గ్రామ వాసులు అభ్యంతరం వ్యక్త పరిచే అవకాశం ఉంది. సమస్య జటిలం కాకముందే అధికారులు స్పందించాలి.

- కుమార్, అమృత్నగర్-2

మౌలిక వసతులు కల్పించాలి

ప్రభుత్వం ఇచ్చిన శ్మశానవాటికను వినియోగించుకోలేక పోతున్నాం. మౌలిక వసతులు లేకపోవడంతో సమస్యగా ఉంది. వెంటనే సమస్యను పరిష్కరించి వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అధికారులు చర్యలు తీసుకోవాలి.

- శీను, అమృత్నగర్-2

బిల్లుల కోసం వార్డు మెంబర్లు ఎదురుచూపు

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె పంచాయతీ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో చేసిన పనుల బిల్లులు మంజూరు కోసం వార్డు మెంబర్లు ఎదురు చూస్తున్నారు. పంచాయతీ పరిధిలో మూడేళ్ల క్రితం వార్డు మెంబర్లు పిఆర్, ఆర్డబ్ల్యుఎస్ సంబంధించిన పనులు చేశారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా బిల్లులు మంజూరుకాలేదు. వాటి కోసం కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు. ఎం బుక్కులు తీసుకొని పంచాయతీ రాజ్ కార్యాలయం వెళితే తమకు ఈ బిల్లులతో సంబంధం లేదని ఇంజనీరింగ్ అధికారులు చెబుతుండడంతో ఎవరి దగ్గరికి వెళ్లాల్లో పనులు చేసిన వార్డు మెంబర్లుకు దిక్కు తెలియడం లేదు. అప్పులతో పనులు చేశామని వాపోతున్నారు. బిల్లులు మంజూరు చేయాలని ఎంపీ దృష్టికి తీసుకెళ్లినా అధికారుల్లో చలనం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 7 మంది వార్డు మెంబర్లుకు సంబంధించి దాదాపు రూ.70 లక్షల బిల్లులు రావాల్సి ఉందని సమాచారం. పులివెందుల పాడా అఫీసులో నెల రోజుల కిందట చేసిన పనులకు సంబంధించి ఎం బుక్కులు ఇచ్చిన ఎల్ఓలు కొట్టలేదని పలువురు వార్డు మెంబర్లు అంటున్నారు. పంచాయతీకి పాడా కింద నిధులు మంజూరు చేసిన అధికారులు మాత్రం బిల్లులు చేయకుండా పక్కన పెట్టారు. అయా శాఖల అధికారులు తమ పరిధిలోకి రావని అంటున్నారని వార్డు మెంబర్లు వాపోతున్నారు. నెల నుంచి పులివెందుల పాడా ఆఫీసులోనే ఎం బుక్కులు పెట్టుకున్నారు. ఎంపీ అవినాష్రెడ్డి పాడా నిధులను పంచాయతీ ఆఫీసు ఆధ్వర్యంలో పని చేసిన వాటి కోసం దాదాపు రూ.2 కోట్లు మంజూరు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని బాధితులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు చేసిన వాటికి బిల్లులు మంజూరు చేయాలని వాడ్డు మెంబర్లు కోరుతున్నారు.

వాలంటీర్లు సంక్షేమ వారధులు

ప్రజాశక్తి - వేంపల్లె

వాలంటీర్లు సంక్షేమ వారధులని జడ్పీటీసీ రవికుమార్రెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వాలంటీర్లు ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడంలో కీలకమన్నారు. కుల మతాలకతీతంగా రాజకీయ భేదం లేకుండా అన్ని వర్గాల లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తూ వాలంటీర్లు ప్రజల ఆదరణ పొందారని ప్రశంసించారు. గ్రామ సచివాలయాలకు, ప్రజలకు మధ్య సంధానకర్తలుగా వ్యవహరిస్తున్నారని వివరించారు. టిడిపి ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ పేరిట ప్రజలను దోచుకున్నారని విమర్శించారు. ఎంపిపి లక్ష్మిగాయత్రి, మండల కన్వీనర్ చంద్రఓబుల్రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో వాలంటీర్లు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. వాలంటీర్లు వ్యవస్థతో నిరుపేదలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఇలాంటి పరిపాలన మళ్లీ రావాలి అంటే జగనన్న ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. వాలంటీర్లకు వందనం, సేవా మిత్ర ప్రశంస పత్రాలు, మెడల్స్ అందించి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సంపతి దివిజా, ఎంపిటిసిలు గోగుల కొండయ్య, భారతి, పద్మా రాజ్కుమార్, కటిక చంద్రశేఖర్, రహంతుల్లా ఖాన్, బ్రహ్మయ్య, ప్రదీప్ కుమార్రెడ్డి, మణిగోపాల్రెడ్డి, సర్పంచులు రామగంగిరెడ్డి, ప్రసాద్రెడ్డి, మల్లయ్య, వైసిపి నాయకులు చంద్రశేఖర్రెడ్డి, ఆర్ఎల్వి ప్రసాద్రెడ్డి, వార్డు మెంబరు ముత్యాల అంజి, నరసింహ గౌడ్, గణేష్, ఉమర్, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఖాజీపేట : ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంలో వాలంటీర్ల పాత్ర కీలకమని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వం గ్రామ సచి వాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి తద్వారా ప్రజలు ముంగింటకే పరిపాలన తెచ్చారన్నారు. కార్యక్రమంలో ఎపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్రెడ్డి, మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణరెడ్డి, ఎంపిపి బి.అబూబకర్ సిద్దిక్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు అచ్చుకట్ల కరీముల్లా, అగ్రహారం సహకారం సంఘం అధ్యక్షులు రాఘవరెడ్డి, మండలం కో-ఆప్షన్ మున్వర్ హుస్సేన్, ప్రభుత్వం శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఏర్పాటు చేసిన వాలంటరీ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని మున్సిపల్ వైసిపి ఇన్ఛార్జి వైయస్ మనోహర్రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగాధర్రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమణారెడ్డి ఏర్పాటు చేసిన వాలంటీర్లకు సేవా పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వాలంటీర్లకు సేవా వజ్ర, సేవారత్న, సేవామిత్ర పురస్కారాలు అందించి సన్మానించారు. జేసిఎస్ ఇన్ఛార్జి పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్లు కోడి రమణ, రంగనాయకులు, ఖాదర్బాషా, కో-ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, నాయకులు, దూదేకుల సంఘ కార్పొరేషన్ చైర్మన్ రసూల్ పాల్గొన్నారు.

వేంపల్లెలో బిటెక్ రవి పర్యటన

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్రానికి సిఎం జగన్రెడ్డి పట్టిన దరిద్రమని, దీన్ని వదులించుకోవడానికి పులివెందుల ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిడిపి పులివెందుల ఇన్ఛార్జి బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లెలోని ఐటిఐ, పిరమిడ్ నగర్ ప్రాంతాల్లో ఆయన బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ.. టిడిపికి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల పరిశీలకుడు రఘునాథ్రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, జయచంద్రారెడ్డి, డివి సుబ్బారెడ్డి, తెలంగాణ వలి, గోగుల మల్లికార్జున, బాలకృష్ణారెడ్డి, వేమ కుమార్, మహమ్మద్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నాయిబ్రాహ్మణుల అభివృద్ధే లక్ష్యం : భూపేష్రెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

నాయిబ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తామని టిడిపి ఇన్ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దేవగుడి గ్రామంలో ఆయన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా భూపేష్రెడ్డి మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయీ బ్రాహ్మణులకు బ్యాంకుతో సంబంధం లేకుండా రుణాలు ఇచ్చారన్నారు. నేడు జగన్రెడ్డి కార్పొరేషన్ రద్దుచేసి దగా చేశారని విమర్శించారు. వాయిద్య కళాకారుల కోసం చిత్తూరు, రంగారెడ్డి, అనంతపురం జిల్లాలలో సంగీత పాఠశాలలు ఏర్పాటు చేస్తే వాటిని అధికారంలోకి వచ్చాక మూసివేశారని అన్నారు. కార్యక్రమంలో నాయిబ్రాహ్మణులు దొమ్మర నంద్యాల నరసింహులు, ప్రసాదు, కాశీ విశ్వనాథ్, లోకేష్ చరణ్ పాల్గొన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం మైలవరం మండలం తొర్రివేముల గ్రామానికి చెందిన పలువురు వైసిపి వారికి భూపేష్రెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో వెంకటేష్, శ్రీకృష్ణ, వెంకట రాముడు, సుబ్బయ్య, రామాంజనేయులు ఉన్నారు. భూపేష్రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి చంద్రబాబును ముఖ్యమంత్రిగా తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాయల్ కిరణ్, గుర్రప్ప, రామాంజనేయులు, నాగార్జున, రామారావు, రామాంజనేయులు, ఏసన్న, సుబ్బరాజా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - ముద్దనూరు

బోధించే అంశాలపై ఉపాధ్యాయులు మెళకువలు పాటించి, వెనుకబడిన విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి కృషి చేయాలని డైట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణ సూచించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలను మంగళవారం లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం అనంతపురం, బుక్కపట్నం డైట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర బృందం డైట్ అధ్యాపకులు రాజేంద్రప్రసాద్, గణితం, తెలుగు పరిశీలకులు నరసింహారెడ్డి, నాగప్ప సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ నాగేశ్వర్ నాయక్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్ఐపి అమలుతీరు పరిశీలన

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టణ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాలను ఎల్ఐపి (లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం) కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్టేట్ మానిటరింగ్ సభ్యులు సందర్శించారు. పాఠశాలలో ఎల్ఐపి అమలు తీరును పరిశీలించారు. ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. పాఠశాల సముదాయపు సమావేశ అమలును కూడా పరిశీలించారు. కార్యక్రమంలో స్టేట్ మానిటరింగ్ టీం కన్వీనర్ డాక్టర్ కె.రామకృష్ణ, సభ్యులు రాజేంద్రప్రసాద్, నరసింహారెడ్డి, చిన్న బాబాసాహెబ్, నాగప్ప, ఎంఇఒ శివప్రసాద్, ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

పులివెందుల రూరల్ : భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం సహకారంతో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, స్నేహిత అమృతహస్తం సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహనా కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డిఒ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థినులకు ఓటు హక్కు, ఓటు నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకూడదని సూచించారు. ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేయించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థినులతో ఓటు హక్కు ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల నుండి పూలఅంగళ్ల వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్బాబు, డిప్యూటీ తహసీల్దార్ జగదీష్, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకుడు కొండారెడ్డి

ప్రజలకు ఆమోదయోగ్యమైన రాజధాని అమరావతి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

అమరావతినే ప్రజల ఆమోదయోగ్యమైన రాజధాని అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కుమారుడు కొండారెడ్డి తెలిపారు. స్థానిక వరదరాజులరెడ్డి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్ర విభజన నేపథ్యంలో ప్రజలకు ఆమోదయోగ్యమైన రాజధానిని అమరావతి ప్రాంతంగా గుర్తించి నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు అక్కడి ప్రజల వద్ద నుండి దాదాపు 50 వేల ఎకరాల భూమిని సేకరించారన్నారు. అద్భుతమైన రాజధానిని ప్రజలకు అందించాలనే తలంపుతో, ప్రజాభీష్టం మేరకు నిర్ణయం తీసుకున్నారని కొండారెడ్డి అభిప్రాయపడ్డారు. వైసిపి అధికారంలోకి వచ్చి రాజధాని అమరావతిని, రాష్ట్రాభివృద్ధిని కుంటుపరిచారని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం మూడు రాజధానులు ఏర్పాటు చేసే ప్రయత్నం చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబు నాయుడుకు ముఖ్యమంత్రిగా పట్టం కట్టబోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, శంకర్ నారాయణ, బాబు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: KADAPA

I.P.No. 3/2024

1. Vadlakunta Balisetty, S/o V. Bala Rachaiah, aged about 67 years, Hindu,
2. Vadlakunta Srikanth, S/o V.Balisetty, aged about 36 years, Hindu,

Both are R/at D.No.12/244, Potti Sree Ramulu Street, Kadapa City. **...Petitioners**

Vs

1. Sugriva Chandra Sekhar, father's name not known, aged about 67 years, Hindu, R/at D.no.11/680, Habibullah Street Upstairs, Kadapa City.
2. Darisa Rama Kirhsna, father's name not known, aged about 65 years, Hindu, R/at D.no.20/914, Co-operative Colony, Kadapa.
3. Male Indira, W/o M.Amara, aged about 50 years, Hindu, R/at D.no.17/394 Upstairs, BKM Street, Kadapa.
4. Polisetty Venkata Subbaiah, S/o P.Penchaiah, aged about 75 years, Hindu, R/at Kamisetty Andlama Narasimhulu Setty Vudrusamm, Bacherao Street, Kadapa.
5. Atmakur Chennaiah, S/o Krishna Murthy, aged about 66 years, Hindu, R/at D.no.39/633-33, Patel Road, Kadapa City.
6. Vadlakunta Rama Satyanarayana, father's name not known, aged about 58 years, Hindu, R/at D.no.9/108 old, 9/409 New Gandhi Road, Vempall, Kadapa City.
7. Narayana Narasimha Raja, S/o N. Narasaiah, aged about 73 years, Hindu, R.D.no.17/174, Murthy Bazar, Kadapa.
8. Narayana Subba Ratnamma, W/o N.Narasimha Raja, father's name not known, aged about 67 years, Hindu, D.no.17/174, Mundy Bazar, Kadapa.
9. Kamboji Syam Sundar, S/o K.Sree Ramulu, aged about not known, Hindu, R.at D.NO.9/324, Pappula Bazar, Opp to Sreeramulu Temple, Vempalli.
10. Pathi Ramaiah, S/o P.Venkata Subbaiah, aged about not known, Hindu, R/at D.no.17/574, Habibulla Street. Kadapa City.
11. Kanamarlaputi Subadra, W/o K.Venkata Subbaiah, aged about 63 years, Hindu, Main Bazar, Porumamilla, Kadapa District.
12. Srikakula Janardana, father's name not known, Hindu, R./at D.no.9/110 Old, 9/411 New, Ganghi Road, Vempalli, Kadapa Distric.
13. Vadlakunta Veeraiah, S/o V.Bala Rachaiah, aged about 79 years, C/o K.Naga Jyothi, Near Rama Mandir, NR Extention, Chintamani, Chikballapur District,
14. Vadlakunta Reddamma, W/o V.Veeraiah, aged about 76 years, Hindu, C/o K.Naga Jyothi, Near Rama Mandir, NR Extention, Chintamani, Chikballapur District,
15. Thallam Anitha, W/o T.Mashusudan, aged about not known, R/at D.no.11/704, Habibulla Street, Kadapa.
16. Samudrala Amruthavalli, W/o S.Vijay Kumar C/o Vijaya Stores, Kada Road Juntion, Badvel.
17. Kamboji Dharmalingam, father's name not known, aged about not known, Hindu, R.at D.no.17/180, 181 Murthy Bazar, Kadapa.
18. Kirshnam Malli Karjuna, father's name not known, aged about 69 years, Hindu, R.at D.No.11/721, Habibulla Street, Kadapa.
19. Samisetty Bala Subranamanyam, C/o Balaji Auto Stones, Vasthu Complex, Room.no.1 & 2, Mydukur Road, Proddatur.
20. Gadamsetty Sreeni, S/o G.Krishnaiah, aged about 47 years, Hindu, D.no.17/180, Mundy Bazar, Kadapa.
21. Vankadari Balaji, S/o V.Veeraiah, aged about 55 years, Hindu, D.no.6/1160, Co- operative Colony, Kadapa.
22. Sugriva Surya Narayana, father's name not known, aged about 72 years, Hindu, R.D.no.11/725, Habibulla Street, Kadapa.
23. S.Satheesh Kumar Raju, S/o S.Subbamara Raju, aged about not known, Hindu, R.D.no.32/27, B.G.R.Palli, T.Sundupalli, Rayachoti.
24. Bandaru Venkata Sreenivasulu, S/o B.Pedanandaiah, aged about not known, R.at D.no.13/312, Chennakesava Complex, Proddatur.
25. Mitta Mallikarjuna, father's name not known, aged about 58 years, Hindu, R. D.no.17/180, Mandy Bazar, Kadapa.
26. Penjuvi Ramesh Babu, father's name not known, aged about 60 Years, Hindu, R/at D.no.17/182, Mandy Bazar, Kadapa.
27. Katta Sreevani, W/o Lankamsetty Reddy Prasad, aged about 35 years, Hindu, R/.at D.no.6/8-1, opp Murthy Studio upstair, Kadapa.
28. Darisa Swathi, W/o Darisa Nagaraju, aged about not known, R.at D.no.17/386, B.K.M.Street, Kadapa.
29. Donthu Siva Prasad, S/o D.Venkata Narayana, aged about not known, R. D.no.17/294,B.K.M. Street, Kadapa.
30. Tanguturu Marthi Prasad, S/o T.Subbarav, aged about 50 years, Hindu, R.at D.no.12/61, Near Sri Lakshmi Fancy Centre, Ward No.20. Sarvakatta, Sivalayam Street Proddatur.
31. Vankadari Ramakrishna, S/o V.Sitaramaiah, aged about 43 years, Hindu, D.no.42/531, NGO Colony, Kadapa.
32. Kota Sanjay, father's name not known, aged about 40 years, Hindu, D.No.7/506, NGO Colony, Near Vasavi Graphics, Kadapa.
33. Vankadari AnuRadha, W/o Vankadari Shaker, aged about 54 years, Hindu, D.no.14/121, YV Street, Kadapa.
34. Busetty Bharath, S/o Busetty Annaiah, aged about 32 years, Hindu, R/at D.no.17/401, B.K.M.Street, Kadapa.
35. Gorlamandala Naga Venkata Siva, S/o G.Manohar, aged about 37 years, Hindu, R/at Flat No.302, A-Wing, Vegas plaza Co- operative Housing Society, Ovala Ghodboundes Road Thane West, Bombay.
36. Raja Satyanarayana S/o Raja China Tirupataiah, aged about 57 years, Hidnu, R/at D.NO.10-306, Opp RTC Bustand, Koilakuntla.
37. Gundalapalli Rama Chandraiah, S/o G.Krishna Murthy, aged about 65 years, Hindu, R/D.no.13/183 A1, Kadapa Road, Vempalli.
38. Raja Harish Babu, S/o R.Satyanarayana, aged about 34 years, Hindu, R/at D.no.10-306, OPP to RTC Bustand, Koilakuntla.
39. Penubolu Trimurthy Venkata Narasimha Murthuy, S/o P.S.Narayan, aged about 45 years, Hindu, R/ D.no.5/468, Beside AL-Habeeb Girls College, Chennur Bustand, Brahim Street, Kadapa.
40. K.Janardhan Rao, S/o father's name not known, aged about 50 years, Hindu, R/at D.no.7/1387 upstairs, Jayanagar, Beside Sree Shanthinikethan English Medium School, Kadapa.
41. Kanamarla Pudi Lakshmi Devi, W/o K.Satyavaraprakasham, aged about 56 years, Hindu, R/at D.no.12/237, Potti Sreeramulu Street, Kadapa.
42. Thallam Pancharatnama, W/o T.Gopal, aged about 82 years, Hindu, R/at D.no.3-2-181, Ammavarshala Street, Pulivendula.
43. Vankadari Paravathi Devi, W/o Dr.Papaiah Gupta, aged about not known, Hindu, R/at Near King Market, Kurnool.
44. Vadlaputi Haritha, W/O P.S.Rajesh, C/o Vadlaputi Siva Prasad, aged about not known, R.at NGO Colony, Kadapa.
45. Diyyala Anjineya Gupta, S/o father's name not known, aged about 50 years, Hindu, D.No.17/183, Mandy Bazar, Kadapa.
46. Akate Raja Sekhar, S/o father's name not known, aged about 62 years, Hindu, D.no.7/49, NGO Colony, Kadapa.
47. Vadlakunta Mohan, S/o father's name not known, aged about 67 years,Hindu, R/at Shanti Apartment, Opp Mruthunjaya Kunta, Sivalayam, Bhagya Nagar Colony, Kadapa.
48. Chittalur Venkata Subbaiah, S/o father's name not known, aged about 62 years, Hindu, R.at D.no.15/410, Plot No.405, Vasavi Apartment, Habibulla Street, Kadapa.
49. Gadamsetty Ganga Devi, W/o G.Krishnaiah, aged about 62 years, Hindu, R.at D.no.17/180, Mandy Bazar, Kadapa.
50. Tummalapenta Ratnam, W/o T.Mastanaiah, aged about 67 years, Hindu, D.no.19/9/7/E4, Jai Nagar, Near DSP House, Tirupati.
51. Mitta Venkata Siva Bharath, S/o M.Chakrapani, aged about 36 known, Hindu, R.at D.no.3-2-181, Ammavarshala Street, Pulivendula.
52. Mitta Chakrapani, S/o M.Narayana Setty, aged about 62 years, Hindu, R.at D.no.3-2-181, Ammavarshala Street, Pulivendula.
53. Kalva Vinay Kumar, S/o K.Sreenivasulu, aged about 37 years, Hindu, D.no.10/686, Bellam Mandi Street, Kadapa.
54. Kalva Harika, W/o K.Vinay Kumar, aged about 32 years, Hindu, D.no.10/686, Bellam Mandi Street, Kadapa.
55. Kalva Amruthavalli, W/o K.Sreenivasulu, aged about 60 years, Hindu, D.no.10/686, Bellam Mandi Street, Kadapa.
56. Thabjul Srinivas, S/o T.Lakshmi Narayana, aged about 38 years, Hindu, Vayalpad, Chittor.
57. Karapu.Raja Gopal Reddy, S/o K.Chandra Obul Reddy, aged about 52 years, Hindu, R/at D.no.41/747, Shankarapuram, Kadapa.
58. Kotta Surya Narayana Rao, S/o Hariinarayana Setty, aged about 52 years, Hindu, R.at D.no. Co-operative Colony, Kadapa.
59. Suru Vinod, S/o S.Gurudaiah, aged about 56 years, Hindu, R/at D.no.41/296, Sree Kanyaka Hights, Shankarapuram, Beside Mother India High School, Kadapa.

60) Mitta Nirmala, W/o M.Chakrapani, aged about 60 years, Hindu, R/at D.no.3-2-181, Ammavarishala Street, Pulivendula.

61. Irega Sreenivasulu Reddy, S/o I.Pulla Reddy, aged about 47 years, Hindu, (Sampada Lakshmi Electricals), R.at. D.no.4-51/3, Main Bazar, Khajipeta.
62. Navin Kumar Shinda, Father's name not known, aged about 46 years, Hindu, R.at D.no. Nabikota, Kadapa.

...Respondents

నోటీసు

పై నెంబరు కేసు యందు పిటీషనర్లును ఇన్సాల్వెంటుగా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషను దాఖలు చేసినందున ఇందు విషయమై ఎవ్వరికైనా ఆక్షేపణలు ఉన్న ఎడల 26.02.2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు పై కోర్టులో కుద్దున గానీ, వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిఎడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మాణము చేయుదురని తెలియజేడయమైనది.

//కోర్టు వారి ఉత్తర్వు మేరకు//

ఎమ్.నాగిరెడ్డి

పిటిషనర్ల తరపు న్యాయవాది.

CHANGE OF NAME

I, **DUGGI REDDY SARADA** (old name) W/o DUGGIREDDY ADI NARAYANA REDDY R/o. 105-1, A-Block, ELITE AVENUE APARTMENT,KOTHAPALLE, PRODDATUR- 516362,do here by change my name to **PALAGIRI SARADA**(New name. Hence forth then new I may be called as PALAGIRI SARADA W/o DUGGIREDDY ADI NARAYANA REDDY for all purposes.